# తప్పిన అశుభం

పోతుకూచి సాంబశివరావు

వివాహం అంటే అందరి దృష్టిలోనూ శుభంగానే కనిపిస్తుంది. కాని గోపాలం దృష్టిలో అదిమాత్రం అశుభంగానే పరిణమిస్తోంది. ఆశించిన అమ్మాయి దొరకకపోడం, అక్కర్లేని అమ్మాయిని బలవంతంగా వరించమనడం, అన్ని విధాలా నచ్చి, అన్నీ స్థిరపరచుకున్న అమ్మాయి, ఏదో హఠాత్తుగా మీదవచ్చి పడిన ఆటంకాలు, ఆపదలవల్ల, తప్పిపోవడం, చూస్తోంటే పెళ్లి అనేది తన విషయంలో అశుభం కాక మరేమిటి అని అనిపిస్తోంది గోపాలానికి. పెళ్లిఅనేది తన విషయంలో పూర్తిగా అశుభం కనుకనే ఏదో వంకమీదుగా దైవం తన పెళ్ళి తప్పిస్తున్నాడనే తాత్విక నిర్ధారణకు కూడా వచ్చేశాడు గోపాలం.

ఒకరోజు హోటల్లో కూర్చొన్నాం నేనూ, గోపాలం, ఒక కప్పు కాఫీ త్రాగుతూ.

అదోక విషణ్ణమైన దైన్యంతో ముఖం పెట్టాడు గోపాలం తీవ్రంగా ఆలోచిస్తూ.

అతని, జాలిచూసి 'ఏమిటి?' అని ప్రశ్నించాను.

మంచి యౌవనంలోఉన్న గోపాలం మానసికంగా అంత మథనపడుతున్నాడంటే అందులో నాకు తప్పేమీ కనిపించలేదు.

గోపాలం అన్నాడు "బాహ్యమైన పరిస్థితులన్నీ" చూస్తోంటే పెళ్ళి నాకు అశుభంగా తోస్తోంది. కాని మానసిక వేదన చూస్తోంటే పెళ్లి కావాలి అనే తొందర ఎక్కువైపోతోందిగాని అది జరగటంలేదు. ఈ రెంటి సంఘర్షణమధ్య పరిష్కారం దొరకక సతమతమౌతున్నానంటే నమ్ము. అతని హృదయంలోంచి బాధ ఉవ్వెత్తుగా ఉబికి, వేడి ఆవిరులు నా ముఖాన్ని ఆవరించాయి.

"నీ పరిస్థితులు చెప్పు దానికి పరిష్కారం నే చెబుతా" అన్నాను.

గోపాలం తన కథ అంతా వినిపించాడు.

* * *

చిన్నప్పుడు గోపాలం, చంద్రప్రభ, కలిసి ఆడుకుని చదువుకుని ఆనందించేవారు. చిన్న అపురూపాల నిగనిగలాడే కళ్ళతో, చిలిపి అల్లరి చేస్తూ, నవ్విస్తూండే చంద్రప్రభఅంటే గోపాలానికి అపరిమితమైన అభిమానం ఏర్పడిపోయింది. తండ్రి గతించిన తర్వాత గోపాలం, తన అక్కయ్యదగ్గర పెరగవలసి వచ్చింది. అతనితల్లి, అతను పుట్టగానే చచ్చిపోయింది. గతించిన తండ్రి గోపాలానికి ఆస్తి ఏమీ వదలలేదు అందువల్ల అతని భారమంతా అతని అక్కయ్యమీదనే పడింది. కూతురు చంద్రప్రభ అంటే ఎంత వాత్సల్యమో, తమ్ముడు గోపాలం అన్నా అతని అక్కయ్యకు అంతేఅభిమానం ఉండేది ఇద్దరినీ సమానంగాఆదరిస్తూ వారిని చూసి సంతోషించేది ఆమె.

గోపాలానికి పదునాల్గుసంవత్సరాలు, చంద్రప్రభకు పన్నెండు సంవత్సరాలు ఉండేవి. ప్రపంచమంటే కొద్దో గొప్పో గోపాలం అర్థంచేసుకునే రోజులు అవి. నిత్యజీవితంలో తన ఎదురుగా అనేకమంది దంపతులు, కంటిముందే అబ్బాయిలకు, అమ్మాయిలకు పెళ్ళిళ్ళు జరగడం చూస్తున్న గోపాలానికి, చంద్రప్రభతో తనకు పెళ్ళిఅయితే బాగుంటుందనీ, కోరిక కలగక పోలేదు. ఆకోరిక మొలకలెత్తి, వ్యక్తం అవుతూంటే, అది జీవితంలోని ఒక మార్పు తుపానువల్ల పెకలింపబడి ఒరిగిపోయింది.

గోపాలం అక్కయ్యకు అతనిమీద ఎంత అభిమానం ఉన్నా, పేదవానికి పిల్లనిస్తే, తనకూతురు సుఖపడదనే, ఉద్దేశ్యంవల్ల కలిగిన స్వార్థం ఆమెను విడవలేదు. అధికుడు శుభకుడు ఎవరికైనా చంద్రప్రభకు తను ఆనందంకోసం, తల్లితండ్రులు, ఆమె చిన్నతనంలోనే పెండ్లి చెయ్యాలని నిశ్చయించారు.

ఒకరోజు గోపాలం పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు.

'మామయ్యా!' అంటూ కలకల నవ్వుతూ వచ్చింది చంద్రప్రభ.

పుస్తకంమూసి, ఆమె నవ్వు చూస్తూ ఆనందంగా కూర్చున్నాడు గోపాలం.

'ఏమిటి అలా చూస్తావు?' అంటూ మళ్ళీ నవ్వింది చంద్రప్రభ.

'ఎందుకు అలానవ్వుతావు?" అడిగాడు గోపాలం ఆమె విపరీతమైన నవ్వుకు కోపం తెచ్చుకుంటూ.'

"నాకు, పెళ్ళట, మామయ్యా...... పెళ్ళిట!" మళ్లీ గట్టిగానవ్వింది చంద్రప్రభ.

గోపాలం విని ఆశ్చర్యపోయాడు.

చంద్రప్రభ నవ్వు హఠాత్తుగా ఆపివేసింది.

"మామయ్యా! నిన్ను పెళ్ళిచేసుకుంటానంటే, అమ్మ ఒప్పుకోలేదు" మనిద్దరం పెళ్లి చేసుకుంటే బాగుండదు మామయ్యా.."

గోపాలం మౌనం వహించాడు. సంగతులన్నీ అర్థమౌతున్న గోపాలం మౌనమే శరణ్యమనుకున్నాడు.

'ప్రభా! నే చదువుకోవాలి, నువ్వు వెళ్ళిపో' అన్నాడు గోపాలం చికాకుగా, ఒంటరిగా ఆలోచించుకుందామని.

అతని చికాకును అర్థం చేసుకోలేక అపార్థం చేసుకుని వెళ్ళిపోయింది, చంద్రప్రభ.

ఆశించిన అమ్మాయి దొరకలేదు. చంద్రప్రభ పెళ్లి జరిగిపోయింది. తన స్నేహితుడే, రమణయ్య ఆమెను పెళ్లి చేసుకున్నాడు. రమణయ్య గోపాలానికి ముఖ్య స్నేహితుడు. చంద్రప్రభ అంటే ఎంత అభిమానమో, రమణయ్య అంటే గోపాలానికి అంత స్నేహాబంధం.

వయసు వచ్చి కాపురం చేస్తోంది చంద్రప్రభ. కాని ఆమెలో చాలా మార్పు కనిపించింది గోపాలానికి ఆరు సంవత్సరాలు గడిచాక. చంద్రప్రభ మాటల్లో ఏదో అసంతృప్తి ఉన్నట్టు గోపాలానికి కనిపిస్తోండేది. రమణయ్య సొగసరి. గారాబంగా పెరిగిన చంద్రప్రభ విచ్చలవిడిగా ఖర్చు పెట్టే మనిషి. సినిమాలు, క్లబ్బులు, స్నేహాలు పెంచుకుని యింటిపట్టు నిర్లక్ష్యం చేసేది. రమణయ్య సంసారజీవితం పరిశీలించిన గోపాలానికి చంద్రప్రభను పెళ్లి చేసుకోకపోవడమే చాలా మంచిదనిపించింది చాలసార్లు. జీవితంలో ఆనందం యివ్వలేని భార్యలుండేకంటే, అసలు లేకపోవడమే చాలా మంచిదనిపించింది అతనికి. చంద్రప్రభతో తన పెళ్లి జరగకపోవడం, ఒక అశుభం తప్పిపోయినట్టే అని సంతృప్తిపడ్డాడు గోపాలం. వయసు వస్తోంటే, అక్కయ్య, బావ, గోపాలం పెళ్లికి పూనుకున్నారు. అవనావి

# ★ తప్పిన అశుభం ★

గారు గోపాలానికి కావలసిన దూరపు బంధువు. కొద్దోగొప్పో ఆస్తివుంది. శ్రోత్రియమైన ముఖవర్చస్సుతో, గంధాక్షతలు పెట్టుకున్నప్పుడు నల్లని ఆకారంలో ఆయన శివలింగంలా కనిపిస్తారు. సంప్రదాయంలో, బంధు అభిమానంలో కీర్తి గడించిన ఆయన కుటుంబం అంటే గోపాలం అక్కయ్యకు, బావకు చాలా గౌరవం. అవధానిగారు తన కూతురు నిర్మలను గోపాలానికిచ్చి పెండ్లి చేయించవలసిందని కోరారు. అందుకు చాల ఆనందించి సమ్మతించారు అతని అక్కయ్య, బావ.

గోపాలం చూశాడు నిర్మలను.

కొంచెం లావుపాటి అజంతా బొమ్మలా వుంది నిర్మల. పదిహేడు సంవత్సరాలు. వీణ వాయించింది. ఇంగ్లీషు చదివింది. చిలక పలుకులుగా తన పేరు చెప్పి, అడిగిన ప్రశ్నలకు సమాధానం చిరునవ్వుతో సహా యిచ్చింది. అక్కయ్య బావ, బాగా ఆనందపడినట్లు తెలిసింది గోపాలానికి. కాని గోపాలానికి మాత్రం సంతృప్తి కల్గలేదు.

దానికి కారణం నిర్మల చాయ. ఆమె రంగు మసిబొగ్గును మించినది. నలుపురంగు, లావుపాటి శరీరంతో, నిర్మల, దేవాలయంలోని రాతి స్తంభంలా కనిపించింది గోపాలానికి. కొన్ని రాళ్లు సప్తస్వరాలు పలుకుతాయి మోగిస్తే. అలాగే నిర్మలకు కూడా సంగీతం అబ్బిందనుకున్నాడు గోపాలం. నిత్యమూ ప్రక్కన ఉండవలసిన భార్యకు ఆకార వర్చస్సులు ప్రధానం కాని, తక్కిన లక్షణాలు తనకెందుకు అనిపించింది గోపాలానికి.

నిర్మలను పెళ్ళిచేసుకోనన్నాడు గోపాలం. గోపాలాన్ని తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకోనన్నది నిర్మల, అతని తెలివి తేటలు గురించి విని.

గోపాలం ఆమెను పెళ్ళిచేసుకోవాలని అక్కయ్య బావ, పట్టు పట్టారు.

చంద్రప్రభ హేళనగా నవ్వింది ఈ పెళ్ళి విని.

గోపాలానికి ముచ్చెమటలు పోశాయి, నిర్మల బలవంతంగా భార్య అవుతుందేమో అని. రెండు సంవత్సరాలు గడిచినా ఆ పెళ్ళి సంబంధం బిగి తగ్గలేదు.

గోపాలం, ఆ బిగివల్ల ఊపిరాడక, ఒక రోజు పారిపోయాడు.

నిర్మల అంతటితో మనస్సు మార్చుకుంది

అవధానిగారు పరిస్థితులు అర్థం చేసుకున్నారు.

నిర్మలకు మరొకరితో పెండ్లి అయిపోయింది.

కురూపియైన పిల్లతో జరగవలసిన పెళ్లి అనే అశుభం తప్పిపోయిందని సంతోషించి, ఇంటికి తిరిగి వచ్చాడు గోపాలం.

మళ్ళీ ఎన్నో సంబంధాలు వచ్చాయి గోపాలానికి. తన యౌవనజీవితం వ్యర్థం కాకూడదని ఒక మంచి సంబంధం ఏరుకున్నాడు గోపాలం. అందచందాలు, ఆస్తిపాస్తులు, సంప్రదాయ గౌరవాలు, అన్నీ పరిశీలించగా, ఆ సంబంధం చాలా అనుకూలంగావుందని, గోపాలం చాలా అదృష్టవంతుడని అందరూ అన్నారు. కాబోయే భార్య పేరు శశి. ఆమె అందం గురించి ఆలోచించి జీవితం ధన్యమయిందని అనుకున్నాడు.

ముహూర్తం నిశ్చయించారు.

మర్నాడే పెళ్ళి.

గోపాలం బావగారు చాల సందడిగా పెళ్ళి కార్యక్రమాలు చేయిస్తున్నారు. బంధువులతో యిల్లు కలకలలాడింది. అంతటా ఆనందం తాండవించింది.

గోపాలం బావగారు భోంచేసి తాంబూలం వేసుకుని కుర్చీలో కూర్చున్నారు. ఏదో తమాషాగా ఆలోచిస్తూ 'గోపాలం', అని పిలిచారు.

'వస్తున్నా బావా!' అంటూ దగ్గరగా వచ్చాడు గోపాలం.

'ఏం బావా!'

'..........

"ఏం బావా?"

"..............."

గోపాలం, తన బావ వైపు తేరిపార చూశాడు. 'అక్కయ్యా!" అంటూ ఒక పెద్ద కేక పెట్టాడు.

అతని అక్కయ్య, బంధువులు, పరుగెత్తుకొచ్చారు లోపలినుంచి.

గొల్లున ఏడ్చింది అతని అక్కయ్య. గోపాలం నిశ్చేష్టుడయ్యాడు. బంధువులు కూడా ఏడ్పులో శ్రుతికల్పారు. "పాపం! గోపాలం బావ చనిపోయాడంటూ,"

శుభమా అని పెళ్ళి చేసుకుందామని, చాలా కాలం తర్వాత మంచి సంబంధం ఏరుకుని, మంచి ముహూర్తం నిర్ణయించుకుంటే ఈ అశుభం ఏమిటని గోపాలం విస్తుపోయాడు. బంధువులంతా అన్నారు "కాబోయే భార్య తార మంచిదికాదు, శని దేవత" అని. కావచ్చు అనుకున్నాడు గోపాలం. ఈ పెళ్ళి మానెయ్యమన్నారు అంతా. ఏంగాక? శశి అందం చూస్తుంటే గోపాలం తన్మయుడై పోయాడు.


గోపాలం తన బావ అంత్యక్రియలు పూర్తి చేశాడు. కాని శశిని పెళ్ళి చేసుకుంటానని పట్టుపట్టాడు. అందువల్ల ముహూర్తం మాత్రం వాయిదా వేశారు.

వాయిదా వేసిన ముహూర్తం వచ్చింది. పెళ్ళి ప్రయత్నాలలో సగం కళ తగ్గినా, ఆ శుభసమయం మాత్రం తప్పనిసరిగా దగ్గరకు వచ్చింది.


ఎక్కడినుంచో ఒక పెద్దమనిషి పంచె బిగించుకుని పెద్ద మనిషిలా వచ్చి ఒకకబురు చల్లగా విడిచాడు, "పెళ్ళికూతురు కనిపించటం లేదని." "ఏం?" అన్నారు గోపాలం వైపు పెళ్ళిపెద్దలంతా. మెల్లిగా ఊదాడు ఆయన కళ్లు త్రిప్పుకుంటూ "పెళ్లికూతురు తన బావగారితో లేచిపోయిందట." "ఆ!" అని పెల్లగిల్లా పడ్డారు కొందరు పెళ్ళి పెద్దలు. గోపాలం గుండె ఆగిపోయినంత పని అయింది.

ఒక పెళ్ళిపెద్ద సూక్ష్మమయిన ప్రశ్న నిశితబుద్ధితో వేశాడు, "బావ అంటే...... అక్క మొగుడా?" అని. "కాదులెండి... పెళ్ళికాని బావట" సమాధానం వచ్చింది.

పెళ్ళి పెద్దల ఉద్రేకమంతా చప్పబడిపోయింది. గోపాలం వేడి వేడి సంతోషమంతా చల్లబడి పోయింది. పెళ్ళి కూతురు

లల్లూరాం అండ్ కో.,
(స్థాపితము 1928.)
ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన
* ఇనుప పెట్టెలు * ఉక్కు బీరువాలు
* క్యాషు బాక్సులు
లల్లూరాం అండ్ కో.,
వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.
క్రొత్త పోరూమ్ - మారుతి సినిమా ఎదురుగా.



క్లోజప్!

ఫొటో: ఎ. వి. రామమూర్తి - మాయవరం.

పన్నెండేళ్ళు ప్రకటించుకుంది; అని ంచింది కొంతసేపటికి.

తెలివైనదీ, లక్షణాలు కల్గిన అమ్మాయిని పెళ్ళి చేసుకుని ఏమీ ఆనందించడం అని గోపాలం సమర్థించుకున్నాడు తన్ను. బాగా ఆలోచించి, నిజంగా తనకు ఒక అభిరుచిగల అమ్మాయితో పెళ్ళి జరిగే ఒక అవకాశం తప్పిపోయిందని చాలా సంతాపించాడు గోపాలం.

* * *

ఇది జరిగాక కొంత విరక్తి కలిగినా, తిరిగి తంటాలోనికి దిగక తప్పక పెళ్ళిళ్ళ ప్రవృత్తి మళ్ళీ మొదలైంది గోపాలానికి. పెద్దల సహాయం చాలా పట్టుదలతో చేసి వారి అనుగ్రహం సంపాదించి, మరి రెండు మూడు సంబంధాలు తేలికయ్యాయి. సంబంధాలకై మళ్ళీ ప్రయత్నాలు చేయించాడు గోపాలం. ఎంచుకునేని సెలవు తెచ్చిన గోపాలానికి పిల్ల నిచ్చేవాళ్ళు ఎక్కువ కనిపించ లేదు. చాలా ప్రయత్నం చేసి, చివరకు ఒక సంబంధం మాత్రం తనకి ఒప్పుకున్నాడు గోపాలం.

కాని పిల్లవాడిని చూస్తేకాని ఒప్పుకోమని ఆ సంబంధం వాళ్లు అన్నారు. అందువల్ల పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు.


పిల్ల పేరు లక్ష్మి. పదహారేళ్ళు. నిజంగా లక్ష్మిలా కళకళలాడుతూ కనిపించింది. బాగా చదువుకుంది. సంబంధం చాలా బాగుందనిపించింది గోపాలానికి. ఇంక ఒప్పుకోవడమే తరువాయి.

"అమ్మాయికి ఎన్ని ఏళ్లు" పిల్లతండ్రిని గోపాలం తరఫు పెళ్ళి పెద్ద ప్రశ్నించాడు.

"పదహారేళ్లు! ఈ కాలంలో పెళ్ళి చేసుకోడానికి కుర్రాళ్ళకి యిది సరియైన వయస్సు కదండీ!" అన్నాడు పెళ్ళి పెద్ద సాగదీసుకుంటూ.

"అది నిజమే లెండి!" అంటూ పిల్లతండ్రి ఒక నవ్వు నవ్వి పెదిమ విరిచాడు.

ఆ పేరు వినడంతో, ఈ అమ్మాయికి మాత్రం ఆయుష్షు తక్కువ ఉంటుందని నిర్ణయించి, విరాగి చెందినట్లు గోపాలానికి స్పష్టంగా కనిపించింది. అంతే మన్నాడు ఆ విషయంగానే కబురుకూడా వచ్చేసింది గోపాలానికి.

డిస్ట్రిబ్యూటర్లు: పీతాంబరదాస్ స్టోర్సు (ఎక్సక్లూసివ్) విజయవాడ-1.

# ★ తప్పిన అశుభం ★

లక్ష్మి పెళ్ళి అయిపోయింది.

అయిన రెండేళ్ళకు రమణయ్య అన్నాడు ఒకరోజు గోపాలంతో. "నువ్వు అదృష్టవంతుడివేరా" అని.

"ఏం" అన్నాడు గోపాలం. తన అదృష్టం కనిపించక తికమకపడుతూ.

"ఆనాడు లక్ష్మి అనే అమ్మాయిని చూశావుకదూ! జ్ఞాపకముందీ, ఆ అమ్మాయికి క్షయరోగంట! ఆ పెళ్ళి చేసుకున్నవాడు నన్నెరుగునులే!... చెప్పాడు ఒకరోజు మందు తెస్తూ" అన్నాడు రమణయ్య!

గోపాలానికి యిప్పటికి అర్థమయింది ఆ పెళ్ళి కూడా ఎందుకు దైవం తప్పించాడో. పెళ్ళిచూపులనాడు నిజంగా ఆ అమ్మాయి శిలలా ఉంది. కాని క్షయ ఉంటుందని, తనెలా గ్రహించగలడు? "నయం! పెళ్ళి జరిగిందికాదు. నానా అవస్థ పడవలసి వచ్చేది" అనుకుని, తన జీవితంలో మరొక అశుభం తప్పిపోయిందని సంతోషించాడు గోపాలం.

* * * *

గోపాలం చెప్పిన కథలన్నీ విన్నాను.

"కాలం జరిగిపోతుంది కాని పెళ్ళి కావటం లేదు. ఈ అశుభాలన్నీ చూస్తుంటే పెళ్ళి మానేస్తే మంచిదనిపిస్తోంది. ఒక్కొక్కసారి. కాని పెళ్ళిచేసుకోవాలనే కోరిక చచ్చిపోవటం లేదు." అన్నాడు గోపాలం నిట్టూర్పుతో.

తనతో పెళ్ళి జరగనంతమాత్రాన, ఆ అమ్మాయిలపై దృక్పథం మార్చుకుని, తనకు వింత సంతృప్తి తెచ్చుకొని, వారిని విరసనగా, దుర్భావంతో గోపాలం పరిశీలించడం నాకు నచ్చలేదు. గోపాలానికి ఒక పాఠం చెప్పాలనుకున్నాను.

"గోపాలం! జీవితంలో అనేకమైన విచిత్ర సంఘటనలు జరుగుతాయి. అంతమాత్రాన నిరాశపడి పెళ్ళిమానడం కాని, పెళ్ళి అవదనుకోడం కాని తెలివి తక్కువ. ఎవరికి తగ్గపిల్ల వాళ్ళకు దొరుకుతుంది. అయినా నీహస్తం చూడని ఎప్పుడో పెళ్ళి సాముద్రికం చెబుతా" అన్నాను.

"నిజంగా నీకు సాముద్రికంవచ్చా! అబద్ధమాడుతున్నావా" గోపాలం శంకించాడు.

నాకు సాముద్రికం కొద్దిగా తెలిసినా, నిర్దుష్టంగా చెప్పగలిగే శక్తిలేదు.

"నిజంగా, బాగా వచ్చు" అని బొంకాను.

"ఓరి! ఎప్పుడూ చెప్పావుకాదే?... అయితే చెయ్యిచూడు!" అంటూ ఆత్రుతతో చెయ్యిచూపించాడు గోపాలం.

గోపాలం హస్తం తీవ్రంగా పరిశీలించాను. ఒక్క నిట్టూర్పు విడిచాను ఆలోచనలో.

'ఏమిటిరా ఆ ముఖం నువ్వూను' అన్నాడు గోపాలం చిరాకుగా.

'నిన్ను ఒక ప్రశ్న వెయ్యాలి, అసలు సంగతి చెప్పేముందు.'

'వెయ్యి'

'నువ్వు ధైర్యవంతుడివేనా ?'

'ఓరి యిదా నీ ప్రశ్న. నా శరీరం చూశావా ... పిడుగులాంటి మనిషిని. ఎవరినైనా సరే, ఒక గుద్దు గుద్దితే పాతాళంలోకి పోగలడు!' అంటూ నవ్వి, తనచిన్న మీసం దువ్వాడు గోపాలం.

"ఊఁ... అలాగా... నువ్వు పెళ్ళిచేసుకోవాలని అనుకుంటున్నా, పెళ్ళిమాత్రం చేసుకోకు!" అన్నాను తీవ్రంగా.

"ఏం" అన్నాడు ముఖం ముడిచి గోపాలం.

"నువ్వు ఎన్నేళ్ళు బ్రతకగలవనీ నీ ఉద్దేశ్యం ?"


"ఓ డెబ్భై ఏండ్లు నిరాటంకంగా బ్రతుకుతాను" అంటూ గట్టిగా నవ్వాడు గోపాలం.

"అట్టే నవ్వకు. నువ్వు ఏడురోజుల్లో చచ్చిపోతావు. తప్పదు."

"ఆహా!..." అంటూ హేళనగా గట్టిగా నవ్వాడు గోపాలం. నేను మౌనంవహించి అతన్ని పరిశీలించాను తీవ్రంగా.


"గొప్ప జ్యోతిషంలే!" గోపాలం మరీ గట్టిగా నవ్వాడు.

గోపాలం అంత గట్టిగా నవ్వుతున్నా ఆ నవ్వు ముఖం చిట్లింపులలో ఉబుకుతూ ఛాయల్లా విషాదరేఖలు కనిపించకపోలేదు నాకు.


పెద్ద గడబిడ

యీ షాహుకారునకు ఒక్క క్షణము కూడా విశ్రాంతి లేదు. కాని స్నానము చేయునప్పుడు ఈయన చేసే గడబిడతో పోలిస్తే, స్టాకు మార్కెటులో ఈయన చేయు గడబిడ యెందుకు సరి తూగదు. యిదంతా హమామ్ సబ్బుయొక్క ప్రభావం. షాహుకారుగారేమంటారంటే జీవితంలో విశ్రాంతి పొందుటకు సాధనం హమామ్ సబ్బని. యిటువంటి ప్రశంస లో నాకు నమ్మకములేదు, కాని షాహుకారుగారేమన్నా చెప్పనివ్వండి లేక చెయ్యనివ్వండి, ఒక్క విషయం మాత్రం తప్పక ఒప్పుకొని తీరాలి. అదేమిటంటే స్నానమునకు పనికివచ్చే సబ్బులలో హమామ్ సర్వోత్కృష్టమైనది.




అత్యధిక ఉత్సాహము పొందండి

టాటా యొక్క

హమామ్

టాయిలెట్ సబ్బు

టాటా ఆయిల్ మిల్స్

భారతీయులచే మరియు వ్యవస్థచే, భారత దేశములోనే నిర్మించబడినది.

కాఫీ త్రాగడం ముగించి బయటికి వచ్చాం యిద్దరమూ.

గోపాలం బాగా ఆలోచనలో పడ్డాడు.

"ఒక్కొక్కసారి నా భావాలు తప్పుదారిన వెడుతూంటాయి అనిపిస్తుంది" అన్నాడు గోపాలం సాలోచనతో నడుస్తూ.

నేను గోపాలం ముఖం పరిశీలించాను.

"నేను నీ సాముద్రికం నమ్మను. కాని ఒకవేళ అది నిజం అయితే నన్ను పెళ్ళి చేసుకుంటే ఒకవేళ వైధవ్యం పొందవలసిన అశుభం యీ అమ్మాయిలకందరికీ తప్పిందన్న మాట! అందుకే నాకు పెళ్ళి కాలేదేమో!" అన్నాడు గోపాలం ఒక నిట్టూర్పు విడుస్తూ.

సరిగా యీ భావమే గోపాలానికి కలగాలని నేను ఆవిసంగా సాముద్రికం చెప్పాను.

గోపాలం మళ్ళీ అన్నాడు ఆలోచిస్తూ: "నాకు తప్పిపోయిన సంబంధాల అమ్మాయిలందరూ, నేను చచ్చిపోతానని తెలిసి, పెళ్ళి మానేసినట్లు నన్ను చూసి హేళనగా నవ్వుతున్నట్లు కనిపిస్తోంది. చంద్రప్రభను నిర్లక్ష్యంగా మార్చిన ఆమెలోని ఆదరింపబడని అనురాగంవల్ల కలిగిన అసంతృప్తి; నిర్మల నల్ల శరీరంలోంచి తొంగి చూచే తెల్లకళ్ళల్లోని నైర్మల్యం, శాంతం, ప్రేమ, సంఘాన్ని కట్టుబాట్లను నిరసించి, తన ప్రేమ త్యాగానికై శశి చూపిన ధైర్యం, క్షయరోగికి నిత్యం సేవ చేయడానికి తను కాదని లక్ష్మి భర్త ఓరిమిలో తొంగిచూచే అనురాగబంధం, అర్థం చేసుకోకుండా, ఆ అమ్మాయిలను అశుభగ్రహాలని తలచాను" అంటూ వ్యాఖ్యానించాడు గోపాలం.

గోపాలం మనస్సు తెగని ఆలోచనలలో నిత్యమూ సతమతమవుతుందని తెలుసు నాకు. అతనికి యింక బాధ కలిగించదలచుకోలేదు.

"నేను చెప్పిన సాముద్రికం అబద్ధం గోపాలం?" అన్నాను.

విచిత్రంగా, వ్యంగ్యంగా ఒక నవ్వు నవ్వాడు గోపాలం.

మేము విడిపోయి ఎవరి యిళ్ళకు వాళ్లు వెళ్లిపోయాము.

వారం రోజులు గడిచాయి. గోపాలం చచ్చిపోయాడని వార్త వచ్చింది. నేను చాలా బాధపడ్డాను.

గుండె ఆగి చనిపోయాడని కొంతమంది. విషం త్రాగి చనిపోయాడని కొంతమంది అన్నారు. కాని నా సాముద్రికంలోని నిజం యొక్క అంతరార్థం అతని మానసిక పరిణామంలో ఊహించుకుని తెలుసుకున్నాను.

నేను పలికిన అశుభంలోని నిజం, గోపాలం జీవితంలో పెళ్ళికాక తప్పిపోయిన అమ్మాయిలకు ఒక అశుభం తప్పిందని నిర్ధారణ చేసినట్లనిపించింది. ★


## మీరు మనోహరముగా ఉండుటకు ఈ క్రమమైన జాగ్రత మీకు అవసరము

చర్మమును మృదువుగా చేయు క్రీమ్
మీ ముఖమును నిర్మలముగ, మనోహరముగ ఉంచును



మీ చర్మ రక్షణను గురించి అశ్రద్ధ చేయకండి! అద్భుతమైన పాండ్స్ కోల్డ్ క్రీమ్ క్రమముగా వాడితే మీ చర్మము లేతగా మరియు అందముగ ఉంచుటలో ఇది సహాకరించును.

ప్రతి రాత్రి మీ ముఖమునకు పాండ్స్ కోల్డ్ క్రీమ్ రుద్ది రాసుకోండి. అది చర్మము లోపలికి చొచ్చుకుని దుమ్మును తీసివేసి. మీ చర్మమును పూర్తిగా శుభ్రపరచును. ఉదయము మీ ముఖము వికసిత పుష్పమువలె మృదువుగా మనోహరముగా ఉండుట చూస్తారు!




మీ సౌందర్యమునకు రక్షణ నిచ్చును

మీరు ముఖము కడుగుకున్న ప్రతి సారి అమూల్యమైన చర్మ రక్షణ నిచ్చే నూనెలను పోగొట్టుకొంటున్నారు. పాండ్స్ కోల్డ్ క్రీమ్ వాడి సహజముగ చర్మ రక్షణనిచ్చే వీనిని సత్వరముగ తిరిగి యిచ్చును. ఇది రోమ రంధ్రములు పొడిగా, మోటుగా కాకుండా రక్షణ నిచ్చి మీ చర్మము మృదువుగా, నిర్మలముగా ఉంచును!

పాండ్స్ కోల్డ్ క్రీమ్